వృత్తుల గౌరవిస్తూ సహజీవనం చేయటం ప్రారంభం. ఇప్పుడివాళ్ళ ఉద్దేశ్య తెలుగువాళ్ళు. ఆ తెలుగువాళ్ళలో ఒకరు శాస్త్రి. పెరిగింది తెలుగు నాట్యంలోనే అయినా, అతను ఉంటున్నా, ఇటువంటి దేశంలో ఎప్పుడేమి జరిగిందో, రేపేమి గ్రహించగలిగే వస్తుంది. ఇలాంటప్పుడు ఉంటున్న, ఇక్కడ ఉంటున్న మావయ్యగారి ప్రేమవివాహం అనీ, అందుకు పెద్దలు ఒప్పుకోక పోయినా కూడా కాక యూరోపియన్ అనీ, శాస్త్రి గ్రహించలేనంత పెద్ద ఆశ్చర్యపోలేదు.

అసలు ప్రేమవివాహం అంటేనే గొప్ప విషయంగా ఉంటుంది. ఆ పరిస్థితిని సరి కొత్త గమనించ వద్దు చేస్తుంది. వాళ్ళు అన్యోన్యంగా ఉన్నా, లేక గొడ్డు పోతున్నా, రెండూ చెప్పలేని అనిపిస్తాయి. దానికి తోడు ఆవిడ యూరోపియన్. మంచి ఎండా కాలంలో కిటికీలన్నీ మూసిన మూలగదిలో ఉన్నట్టు ఉక్కిరిబిక్కిరయ్యాడు శాస్త్రి. అతని కళ్ళూ, మనసూ, చెవులూ, అంతా ఆమె మీదే కేంద్రీకరించబడ్డాయి.





త్వరలోనే, ఆవిడ పేరు మిరాండా అని తెలిసింది. ఇంకో పరిశోధన.

అది ఆవిడ అసలు పేరుకాదు. మాధవరావు పెట్టుకున్న ముద్దుపేరు. ఇంకోటి:

ఆవిడ అచ్చు తెలుగువాళ్ళలాగే, తెలుగు మాట్లాడేస్తుంది.

ఇంతకూ పాపం, శాస్త్రికి మిరాండాను చూడటమే పడలేదు. ఎత్తైన హైహీల్స్ జోళ్ళతో, మోకాళ్ళ వరకు ఫ్రాక్‌తో, మోకాళ్ళు తెల్లగా మెరుస్తూ కనిపిస్తూంటే, వంటి ఒంటి పెట్టుకున్న ఫ్రాక్ అంగసౌష్ఠవాన్ని స్పష్టంగా వ్యక్తపరుస్తూంటే, ఒయ్యారంగా నడిచే, ఆ మిటారిని చూడాలని శాస్త్రి పాపం, క్షణక్షణానికీ పరితపించి పోతున్నాడు!

తన భార్యను బ్రతిమాలుకోవటం ప్రారంభించాడు.

"లక్ష్మీ! ఒక్కదానివీ ఎప్పుడూ ఇంట్లో కూర్చుంటే, ఏం తోస్తుంది?" లాలనగా అన్నాడు.

ఎన్నడూ అలవాటులేని భర్త లాలనకు భయపడి పోయింది లక్ష్మి. బెదురుబెదురుగా చూసింది. వీధి గుమ్మం దగ్గిర పాలవాడి కోసం చూస్తూ ఒక్క క్షణకాలం ఉన్నందుకు కొట్టిన చెంపదెబ్బ ఇంకా మాయంకాలేదు. అయినా, ఆ మాట అనే సాహసం లేదు.

"బెదురుగొడ్డులా అలా చూస్తావేమే?"

కాస్త ముద్దు చేశాడు. కళ్ళు గబుక్కున కిందికి వాల్చేసుకుంది లక్ష్మి. భార్య పక్కన కూర్చుని, బుగ్గ మెలిపెట్టాడు శాస్త్రి. అయోమయంగా చూసింది. "ఎప్పుడూ వంటిల్లేనా? కాస్త, ఇరుగూపొరుగూ అక్కర్లే?"

లక్ష్మికి తలా, తోకా తెలియటంలేదు.

"ఇదుగో, మన అటుపక్క ఇంట్లోకి ఇంగ్లీషు వాళ్ళ అమ్మాయి వచ్చింది తెలుసా? వెళ్ళి స్నేహం చేసుకోరాదూ? ఆ అమ్మాయికి తెలుగు బాగా వచ్చుట! ఎంచక్కా ఆవిణ్ణి మనింటికి పిలిచి ఆవిడ దగ్గిర బోలెడు నేర్చుకోవచ్చు. ఏం?"

లక్ష్మికి ఇప్పటికి పూర్తిగా అర్థమయిపోయింది. భర్త లాలన భయపడవలసింది కాదు. మామూలు విషయమే! తన పని తాను చేసుకోబోయింది.

"వెళ్ళవే! ఏం, వెళ్ళవూ?"

లక్ష్మికి మాట్లాడే ధైర్యం వచ్చింది.

"వెళతాను లెండి! వంటపూర్తికావాలి. సాయంత్రం వెళతాను."

"వెధవ వంట! నేను చేస్తాలే! నువ్వు బయలుదేరు. ఇదుగో! పిచ్చిపెద్దమ్మలా తయారవకు! రెండేళ్ళ కిందట నేను సంక్రాంతికి కొన్న కొత్తచీర కట్టుకుని డాబుగా తయారవ్వు!"

లక్ష్మి లేచింది. ఇంతలో శాస్త్రికేదో గుర్తు వచ్చింది.

"ఒసేవ్! ఇప్పుడు వద్దే! ఆ మాధవరావు కూడా ఏడుస్తాడు! సరేలే! వంటయ్యాకే వెళ్ళు. ఈలోగా వాళ్ళిద్దరూ ఎక్కడికైనా బయలుదేరిపోతారేమో చూస్తూంటా. . ."

లక్ష్మి మళ్ళీ పొయ్యి దగ్గిర కూర్చుంది.

భర్తకు వడ్డించి, అతడు లేచాక తమా కూర్చుంది. లక్ష్మి సగంఅన్నం తింటూ ఉండగా హడావిడిగా వచ్చాడు శాస్త్రి లోపలికి. "ఒసేవ్! ఆ మాధవరావు గాడు పోయాడే! నువ్వెళ్ళవే, వెళ్ళు! ఊ, త్వరగా!"

"అన్నం తింటున్నానండీ! త్వరగా తిని వెళతాను."

"తిండిపోతు! తిండితప్ప ఇంకేమీ అక్కర్లేదు! వెధవ తిండి! ఎక్కడకు పోతుంది? లే! బయలుదేరు!"

జబ్బ పట్టుకుని లేవదీశాడు శాస్త్రి. దీనంగా భర్తవంక ఒక్కసారి చూసి, అర్ధాకలితో, చెయ్యి కడుక్కుని లేచింది లక్ష్మి.

సాధ్యమయినంత శుభ్రంగా తయారయి లక్ష్మి బయలుదేరబోతూంటే, చూసి చీదరించుకున్నాడు శాస్త్రి.

"కొత్తచీర కట్టుకోమని చెప్పలా? ఏబ్రాసి! ఏ కోశానా శుభ్రం లేదు."

"ఇదేనండి అది. కొత్తది. రెండేళ్ళ కిందట. . ."

బెదురుబెదురుగా చెప్పింది లక్ష్మి.

"ఏదో ఏడు! కొన్ని ముఖాలకంటే కట్టుకుంటే చీర అందం కూడా నాశనమవుతుంది" కసిగా చూశాడు. తల వంచుకుని బయటికి నడిచింది లక్ష్మి.

ఆమె కాళ్ళు వణుకుతున్నాయి. ఆమెకేనాడూ గుమ్మం కదిలే అవకాశం లభించదు. ఎవరితోనైనా మాట్లాడే అలవాటు బొత్తిగా లేదు. ఎలా వెళ్ళాలి? ఏమని పలకరించాలి? అందులో ఆవిడ స్వదేశీయురాలైనాకాదు!

## సి. ఆనందారామం

బెదురుబెదురుగా గుమ్మం దగ్గిర నిలుచున్న లక్ష్మిని ఒక్క ముహూర్తమాత్రం వింతగా చూసి, మరు క్షణంలోనే "రండి రండి!" అని సాదరంగా ఆహ్వానించింది మిరాండా. . . దంతంవంటి స్వచ్ఛమైన ధవళచ్ఛాయ, బంగారురంగు జుట్టు, తేనెరంగు కనుపాపలూ తప్ప, మిరాండా సాధారణంగా ఆంధ్ర వనితల కేమాత్రమూ, భిన్నంగా లేదు! జరీఅంచున్న పట్టుచీర కట్టుకుంది. జుట్టు పెంచుకొని జడ అల్లుకుని, పువ్వులు పెట్టుకుంది. ముఖానికి బొట్టూ, కళ్ళకు కాటుకా కూడా ఉన్నాయి.

స్వయంగా చెయ్యి పట్టుకొని లక్ష్మిని సోఫాలో కూర్చోపెట్టింది. సోఫాకు దగ్గిరగా ఒక స్టూల్ లాగి, దానిమీద రెండు ప్లేట్లుపెట్టి, ఒక దానిలో కేక్స్, ఆపిల్, ద్రాక్షపళ్ళూ, బిస్కట్లూ పెట్టింది. మరొక దానిలో ఏవేవో మిఠాయిలు పెట్టింది. తనెవరయిందీ, ఎందుకు వచ్చిందీ కూడా తెలుసుకోకుండా ఇలా మర్యాద చేసే, ఆ పరదేశీయురాలిని చూసి ఉక్కిరి బిక్కిరయింది లక్ష్మి. అయినా మిరాండా సహృదయత లక్ష్మిలోని బెరుకు చాలా తగ్గించింది. "ఇవన్నీ ఎందుకిప్పుడూ?" తల వంచుకునే అంది.

"ఏమున్నాయీ? తీసుకోండి! తినకూడదా? పోనీ. పళ్ళూ, బిస్కట్లూ తీసుకోండి. ఆ మిఠాయిలు నేనే స్వయంగా చేశాను. మీ తెలుగువంటలు నేను నేర్చుకోగలిగానో, లేదో చెప్పాలి మరి! మీరు తినకపోతే, నేను కష్టపెట్టుకుంటాను. నా కోసమైనా తినాలి. చూశారా? నేను మళ్ళీ మీ ఇంటికి భోజనానికి రావద్దా?"

ఈ అభిమానానికి లక్ష్మికళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఆమె మొహమాటం కరిగిపోయింది. తినటం ప్రారంభించింది. ప్రారంభించిన తరవాత, భర్త తనను భోజనం దగ్గిరనించి మధ్యలోనే లేపినందుకు చాలా సంతోషించింది. మిరాండా బలవంతంమీద కాఫీ తాగాక, ఆ కాఫీ రుచికి మెచ్చుకోకుండా ఉండలేక పోయింది.

"ఇట్లాంటి కాఫీ ఇస్తానంటే, రోజూ వస్తాను." చటుక్కున అనేసి తన మాటలకు తనే ఆశ్చర్యపోయింది. మిరాండా సంతృప్తిగా నవ్వింది.

"నా స్నేహం కోరి మీ అంతట మీరిలా రావటం నా కెంత సంతోషంగా ఉందో చెప్పలేను! మీరెక్కడ ఉంటున్నారూ?"

లక్ష్మి ఆశ్చర్యంగా చూసి "మీ పక్కఇంట్లోనే నండీ! మీకు తెలియదూ?" అంది. మిరాండా ఏదో అపరాధిలా నవ్వి "ఎప్పుడూ, ఏదో వ్యాపకంలో ఉంటానండీ! నాకే సంగతులూ తెలియవు" అంది.

"మీరొకసారి మా ఇంటికి రండి." అంత మంచి మనిషిని తన ఇంటికి ప్రత్యేకమైన ఉద్దేశంతో ఆహ్వానించవలసి వచ్చినందుకు బాధ పడిపోతూ వచ్చిన పని పూర్తిచేసింది లక్ష్మి.

మిరాండా మృదువుగా నవ్వింది.

"మీ మాట కాదనలేనులెండి. అయినా, ఏమిటో ఎక్కడకూ వెళ్ళాలనిపించదు. పగలంతా ఏదో పని. లేకపోతే పుస్తకాలు చదువుకుంటాను. సాయంత్రం మాధవతో కలిసి ఎక్కడైనా వెడతాను. నాలుగు గోడల మధ్య కూర్చునేకంటే, గోదావరిగట్టున, నిర్జనమైన విశాలమైన బయలులో పక్షుల కలకలారవాలు వింటూ గడపటం, నాకు చాలా ఇష్టం."

మిరాండా వస్తానన్నట్లో, రా నన్నట్లో, అర్థం కాలేదు లక్ష్మికి. మళ్ళీ అడిగే సాహసం లేదు.

ఇరుగూపొరుగూ లేకుండా ఇంట్లోపడి ఉన్నందుకు జాలిపడి తనను పొరుగు దగ్గిరకి పంపించిన భర్త ఇంకా ఆలస్యం చేస్తే ఏమంటాడోనని ఊహ వచ్చింది. వెంటనే లేచింది.

"మళ్ళీ వస్తానండీ!" అంటూ లేచింది.

మిరాండా లక్ష్మి దగ్గిరగా వచ్చి ఆమె చేతులు ప్రేమగా తన చేతులలోకి తీసుకుంది.

"తప్పకుండా మళ్ళీ రావాలి. ఇక్కడ నా కెవరూ స్నేహితులు లేరు. మీరు నా స్నేహం కోరి వచ్చారు. మీరు నా కెంతో నచ్చారు. మన స్నేహం ఇలాగే పెరగాలి. రేపు కూడా రండి."

సంతోషంతో తనను తను మరిచిపోయింది లక్ష్మి. అక్కడికి తనమీద అధికారమంతా తనదే అయినట్లు, అంగీకార సూచకంగా తల ఊపేసింది.

లక్ష్మి ఇంట్లో అడుగు పెడుతూండగానే, ఆత్రంగా ప్రశ్నల వర్షం కురిపించాడు శాస్త్రి.

"ఆవిణ్ణి చూశావా?"

"మాట్లాడిందా?"

"హైహీల్స్ బాగా ఎత్తుగా ఉన్నాయా?"

"ఫ్రాక్ ఎంతవరకూ ఉంది? మోకాళ్ళవరకూనా? ఇంకా పైగానా? జుట్టు మరీ పొట్టిగా కత్తిరించుకుందా?"

"తెలుగులోనే మాట్లాడిందా? మొద్దువి! ఇంగ్లీ

ష్‌లో మాట్లాడితే, నీకేమర్థమవుతుందట!"

లక్ష్మి చెవులు అప్పగించి నిలబడింది.

"మాట్లాడవేమే? ఏం చెప్పావేం?"

"ఏం చెప్పనూ?"

"ఆవిడ ఎలా ఉంటుంది?"

"నాలానే ఉంటుంది."

"ఛీ! దరిద్రగొట్టా! ఆవిడ పనిమనిషికూడా నీలా ఉండదు."

"అది నిజం!"

"నాకు తెలియదూ?"

"మీకూ తెలుసా?"

"ఏం? నేను నీలా దద్దమ్మ ననుకొన్నావా?"

"నాలాంటి దద్దమ్మ కాదు."

ఇంతసేపటికి శాస్త్రికి తన భార్య ఏదో మాట్లాడుతున్నట్లు అర్థమయింది.

"ఏమి టేవ్?" అన్నాడు వెటకారంగా.

లక్ష్మి నవ్వింది. లక్ష్మి నవ్వు చూడటం, శాస్త్రి కలనాటులేదు.

నిర్ఘాంతపోయాడు.

"ఒసేవ్! నిన్ను దానింటికి వెళ్ళి మనింటికి పిలవమన్నాను కానీ, ఆ వగలన్నీ నేర్చుకోమనలేదే! తన్ని పాతేస్తాను."

శాస్త్రి కళ్ళు ఎర్రగా అయిపోయాయి.

లక్ష్మి ముఖంలో నవ్వు మాయమయి, దాని స్థానే స్త్రైరాశ్యం తాండవించింది. శాస్త్రి సంతృప్తిగా నిట్టూర్చాడు.

"ంతకూ దాన్ని మనింటికి రమ్మన్నావా?"

లక్ష్మి పెద్దగా చదువుకోలేదు. కానీ, శాస్త్రి మిరాండాను "అది" అంటూంటే, ఆమె కెలానోఉంది.

"రమ్మన్నాను."

"ఎప్పుడు వస్తానంది?" ఉత్సాహపడిపోతూ అడిగాడు శాస్త్రి.

అసలు సమాధానం చెప్పబోయిన లక్ష్మి కొద్ది క్షణాలాలోచించింది.

"ఇవాళ ఆవిడెక్కడికో వెళ్ళాలిట! రేపు నేను మళ్ళీ వచ్చి గుర్తుచేస్తే ఆలోచించి చెబుతానంది.

శాస్త్రి ఉత్సాహం దెబ్బతింది.

"ఇవాళ ఎక్కడికి వెడుతుందిట?"

"గోదావరిగట్టుకిట!"

"గోదావరి గట్టుకా? అక్కడేం ఉంది? నీళ్ళూ ఇసకదిబ్బలూ. . ."

"అవే ఆవిడ కిష్టంట!"

శాస్త్రికి బ్రహ్మాండమైన ఆలోచన వచ్చింది.

"ఒంటరిగానా?"


"కాదు! వాళ్ళ ఆయనతో. . ."

కారణం లేకుండా లక్ష్మిమీద అంతులేని కోపం వచ్చింది శాస్త్రికి.

"అవతలికి పో!" అన్నాడు విసుగ్గా.

పోయింది మాట్లాడకుండా.

సాయంత్రమయితే, శాస్త్రికి ఇంట్లో కాలు నిలవదు. ఊరంతా తిరిగి, నలుగురు స్నేహితుల్ని చూస్కేసి, "మంచీ, చెడ్డా" మాట్లాడుకుంటేనే కాని అతనికి తోచదు. అందుకే, సాయంత్రం తప్ప బయటికిరాని మిరాండా అతనికి కనపడలేదు. ఆ రోజ




ఇప్పుడు మీరు బ్రహ్మాండంగా ఉన్నదని మెచ్చుకొన్నది నేను చదివిన పద్యమా లేక ఆ అమ్మాయా?

చిత్రం—వి. కోటేశ్వర్ (హైదరాబాద్ 20)

సాయంత్రం తన పనులన్నీ మానుకుని, ఎదురింటి మీదే దృష్టి నిలిపి కిటికీ దగ్గిరే నిల్చున్నాడు.

మాధవరావు ప్రక్కన ఎవరది? మిరాండాయే? ఆవిడేనా మిరాండా! అలా ఉందేమిటి? శాస్త్రి చాలా నిరుత్సాహ పడిపోయాడు. ఛీ!ఇదెక్కడియూరోపియన్? ఒక ఫ్రాక్‌లేదు. బాబ్డ్ హెయిర్‌లేదు. హైహీల్డ్ షూస్ అన్నా లేవు. చక్కని తెల్లచీర కట్టుకుంది. తెల్లచీరలో తెల్లని శరీరం మరింత మెరుస్తూంది. కళ్ళకు కాటుక, పాదాలకు పసుపు, ముఖానికి బొట్టు, పొట్టిగా నడుందగ్గిర జడ, జడలో పువ్వులూ. ఛీ! ఛీ! పల్లెటూరివాళ్ళు నయం! కనీసం నైలాన్సు కట్టి సవరం జడలైనా వేసుకుంటారు. కనుబొమ్మలు దిద్దుకుంటారు. కళ్ళ కాటుక కొసలు తీర్చుకుంటారు. ఇదెక్కడి ప్రేమవివాహం!

నడిరోడ్డుమీద ముద్దు పెట్టుకోకపోతే, పోయింది. కనీసం చెయ్యీ, చెయ్యీ అన్నా పట్టుకోరేం?

అయితేనేం? ఆవిడ శరీరం బలేగా మెరుస్తూంది. జుట్టురంగు నల్లగా లేకపోయినా, ఏమిటో అదీ అందంగానే ఉంది. కళ్ళు నీలాల్లా లేవు. పిల్లికళ్ళలా ఉన్నాయి. అహ! అలా లేవు. పిల్లికళ్ళు బాగుండవు. ఈవిడ కళ్ళు. . . ఈవిడ కళ్ళలాగానే ఉన్నాయి.

శాస్త్రి పోరుమీద లక్ష్మి పదిసార్లు ప్రార్థించగా, మిరాండా, ఆ రోజు శాస్త్రి ఇంటికి రావటానికి ఒప్పుకుంది. శాస్త్రి మహానందపడిపోయాడు. అప్పటికప్పుడు బజారుకు వెళ్ళి సెంటు కొనుక్కొచ్చి వంటినిండా పోసుకున్నాడు. ఇల్లు సర్దడంలో లక్ష్మికి సాయపడబోయి, లక్ష్మి పని మరి కాస్త ఎక్కువ చేశాడు. రోజు మొత్తం మీద లక్ష్మిమీద నాలుగు సార్లు మాత్రమే విసుక్కుని ఒక్కసారి మాత్రమే, చెయ్యి చేసుకున్నాడు. మనిషి హుషారుగా ఉంది మరి!

మిరాండా వచ్చింది. శాస్త్రికి నమస్కారం చేసింది. శాస్త్రి పులకరించిపోయాడు. గొప్పగా మిరాండాను ఇంగ్లీష్‌లో పలకరించాడు. శాస్త్రికి ఇంగ్లీష్ వచ్చునుకుని మిరాండా తనుకూడా ఇంగ్లీష్‌లోనే సంభాషణ ప్రారంభించింది. ఇంగ్లీష్ తెలుగులో మాట్లాడ గలిగిన శాస్త్రికి మిరాండా ఉచ్చారణ అంతుపట్టలేదు. అన్నింటికీ "ఊ!", "ఊ!" అంటున్నాడు తెస్సి నవ్వుతో.

"మీరు చాలా విశాలభావాలు కలవారు. మా స్నేహాన్ని ఇంతగా కోరుతున్నందుకు చాలా సంతోషం" అంది మర్యాదకోసం.

ఎంత జాగ్రత్తగా విన్నా, శాస్త్రికి, "బ్రాడ్" "ఫ్రెండ్‌షిప్" "హాపీ" అన్న మాటలు తప్ప అర్థం కాలేదు. రంధ్రాన్వేషణమే పనిగాగల శాస్త్రికి, 'తమఇల్లు విశాలంగా లేదనీ, అందుకని స్నేహంచేసినా వచ్చి కూర్చుంటే, సంతోషంగా ఉండదనీ' అంటున్నట్లు అర్థమైంది. వెంటనే, హావభావాలతో సహా, తన కెంత ఆస్తి ఉందో, తను ఎంత విశాలమైన ఇల్లు కట్టదలుచుకున్నాడో, అందులోకి ఫర్నిచర్ ఎక్కడినించి తెప్పించాలనుకుంటున్నాడో, తన తెలుగు ఇంగ్లీష్‌లో వివరించాడు.

మర్యాద, సభ్యత ఎంత తెలిసినా, మిరాండా పకపక నవ్వకుండా ఉండలేకపోయింది. ఆమె నవ్వుతూంటే శాస్త్రి గొప్పపడిపోతూ తనూ నవ్వాడు. మిరాండా మరింత నవ్వింది. ఆమె "విరగబాటు" మురిసిపోతూ చూశాడు శాస్త్రి. లక్ష్మిచేత తను చేయించినవన్నీ మిరాండా ముందు పెట్టించాడు.

"ఏమిటి లక్ష్మీ? ఇవన్నీ ఎంత అవస్థపడి చేశావో? నేనంటే, ఎంత ప్రేమ నీకు?" మృదువుగా అంది

(తరువాయి 34 వ పేజీలో)

మిరాండా.

"లక్ష్మిగారు నేను!" తొణుక్కుని అన్నాడు శాస్త్రి.

మిరాండా విచిత్రంగా చూసింది. చిరునవ్వుతో అడిగింది. "వంట మీరే చేస్తారా?"

శాస్త్రి తల తడుముకుంటూ "అప్పుడప్పుడు చెయ్యను. ఇవాళ విరావు ఎక్కువున్నారని. . ." అన్నాడు.

మిరాండా అర్థమైనట్లు తల పంకించి, "ఓహో! పని ఎక్కువగా ఉన్నప్పుడు సహాయం చేస్తారన్నమాట! అలాగే ఉండాలండీ! మా మాధవ అంతే! ఎవరైనా చుట్టాలవస్తే, వంటమనిషైనా పెడతాడు. కుదరకపోతే, తనైనా సాయం చేస్తాడు. మీ దాంపత్యం నాకు చాలా బాగుంది" అంది.

'నీ తెలివి తెల్లారినట్టే ఉంది' కసిగా అనుకున్నాడు శాస్త్రి.

తనను చూసి మిరాండా తెగ, తెగ నవ్విందని తలుచుకుని తలుచుకుని ముడిసిపోయాడు శాస్త్రి.

లక్ష్మి మిరాండాల స్నేహాన్ని శాయశక్తులా ప్రోత్సహించాడు. మిరాండా రాకపోకల కావడి, లక్ష్మి మిరాండా ఇంటికి రాకపోకలను సమ్మతించాడు. అయినా, ఎప్పుడూ, లక్ష్మి మాధవరావు లేనప్పుడే వెళ్ళేలా కాపాడుకునేవాడు.

మిరాండా వచ్చినప్పుడల్లా, లక్ష్మిని ఏదో వంకతో లోపలికి పంపేసేవాడు. కానీ మిరాండా లక్ష్మితోపాటే, లేచి లోపలకు వెళ్ళేది. ఒళ్ళు మండేది. కానీ ఏం చెయ్యగలడు? అంతగా అయితే తన కసి లక్ష్మిమీద తీర్చుకోగలడు. ఆ పని చేస్తూనే ఉన్నాడు.

ఒకనాడు మిరాండాకు లక్ష్మికీ మధ్య ఏదో సినిమాల ప్రసక్తి వచ్చింది. లక్ష్మి తనసలు సినిమాలు చూడనని చెప్పింది.

మిరాండా "ఏం? ఇష్టం లేదా?" అంది.

లక్ష్మి కొద్దిక్షణాలు తటపటాయించింది. అది గమనించి మిరాండా లక్ష్మి చేతిని తన చేతులలోకి తీసుకుని "ఇంకొకరి వ్యక్తిగతవిషయాలలో నేను కలిగించుకోను. కానీ, నువ్వు నాకు పరాయిదానిలా కాక ఏదో ఆత్మీయురాలిలా అనిపిస్తున్నావు. అందుకని అడుగుతున్నాను. నువ్వు సినిమాలకు వెళ్ళవా? ఎందుకు వెళ్ళవ్?" అంది.

ఎన్నడూ అనుభవించని ఆ ఆత్మీయతకు లక్ష్మి కరిగిపోయింది. ఆమె నిగ్రహశక్తి సడలిపోయింది.

గద్గదికతో "ఆయన నన్ను ఎక్కడకూ తీసుకు వెళ్ళరు." అంది.

మిరాండా కదిలిపోయింది. చాలాసేపు ఆలోచనలో పడిపోయి చివరికి "నే నివాళ నిన్ను నాతో సినిమాకు తీసుకువెళతాను." అంది.

లక్ష్మి బెదిరిపోయి "అమ్మ బాబోయ్, నేను రాలేను." అంది.

మిరాండా జాలిగా నవ్వి "నీ కెందుకూ? నువ్వు చూస్తుండు. మీ ఆయనను ఒప్పించి తీసుకు వెళతాను" అంది.

ఏదో అత్యద్భుతాన్ని వింటున్నట్లు ఆశ్చర్యంతో నోరు తెరిచింది లక్ష్మి.

ఆ సాయంత్రం మిరాండా సినిమా ప్రస్తావన తెచ్చి లక్ష్మిని తనతో తీసుకువెళతాననేసరికి, శాస్త్రి ఉక్కిరి బిక్కిరి అయ్యాడు! మిరాండా మాట కాదన

# కర్మభూమి

( 31 వ పేజీ తరువాయి)

లేడు. లక్ష్మిని సినిమాకు పంపలేడు. తన ఇల్లాలు ఆ సినిమావాళ్ళ వేషాలు చూడటమే!

"ఏం మాట్లాడరేమండి?" మళ్ళీ అడిగింది మిరాండా.

"మీరొక్కరేనా?" మొహమాటం పడకుండా అడిగేశాడు శాస్త్రి.

"అవును. నే నొక్కదాన్నే! నేనూ లక్ష్మి వెడతాం. రిక్షాలో వెళ్ళి రిక్షాలో వస్తాం."

"సరే!" అనక తప్పలేదు శాస్త్రికి.

తీరా బయలుదేరే సమయానికి, శాస్త్రి తనూ వస్తానని బయలుదేరాడు. మిరాండా ఒక్క క్షణం తెల్లబోయింది! మరు క్షణంలో ఆమె కొక మెరుపు లాంటి ఆలోచన వచ్చింది. చకచకా తన ఇంట్లోకి వెళ్ళి గానంటున్నా, మాధవరావును బలవంతంపెట్టి లాక్కువచ్చింది.

శాస్త్రికి ఊపిరి ఆగిపోయినట్లయింది.

"మీ రొక్కరే బయలుదేరతానన్నారు?"

అడగకుండా ఉండలేకపోయాడు. అవతలి పెద్ద మనిషి ఏమనుకుంటాడో నన్న సాధారణమయిన ఇంగితజ్ఞానంకూడా లేకుండా పోయింది. మిరాండా కళ్ళు అల్లరిగా నవ్వాయి.

"అవును. ముందు అలానే అనుకున్నాం. కానీ మీరు బయలుదేరారు కనక, మీ కంపెనీ కోసం మాధవను నేనే బలవంతపెట్టి తీసుకు వచ్చాను."

శాస్త్రి ముఖం పాలిపోయింది. తనను తను కరువు తీరా తిట్టుకున్నాడు. ఆ తరవాత తన తిట్లతో లక్ష్మికి సినిమా చూసిన సంతోషం పూర్తిగా నశించేలాగ చేశాడు.

కాలం కొంత ముందుకు నడిచింది. కానీ, పాపం, మిరాండాతో తన పరిచయం పెంచుకోవటానికి శాస్త్రి తీసుకున్న పథకంమాత్రం ఏమాత్రం ముందుకు సాగలేదు. ఈ అగ్నికి మరో ఆజ్యం తోడయింది. మాధవరావు లేని సమయం తను జాగ్రత్తగా చూసుకున్న తరవాతనే, లక్ష్మిని మిరాండా దగ్గిరికి పంపించినా, ఒకటి రెండు సార్లు లక్ష్మి ఉండగానే, మాధవరావు ఏదో పనిమీద ఇంటికి రావటం గమనించాడు. లక్ష్మి మగవాళ్ళెవరితోనూ మాట్లాడదని శాస్త్రికి తెలిసినా, ఎందుకో చిరచిరగానే ఉంది. ఏమో, ఈ ఆడవాళ్లను నమ్మమని ఎవరు చెప్పారు? ఏ క్షణంలో ఎలా మారతారో?

కిటికీలోంచి చూడాలని విశ్వప్రయత్నం చేశాడు. కాని, వాళ్ళింటి కిటికీ లన్నింటికీ తెరలే! తెరలూ, గిరలూ, ఈ అట్టహాసాలన్నీ ఎందుకో? హాయిగా అందరికీ కనబడేలా కిటికీలు తెరిచి ఉంచుకోక! తను చూడరాదూ? కిటికీలకు తెరలు లేకుండా ఎప్పుడూ తెరిచే ఉంచుతాడు. ఇక లక్ష్మి ఎప్పుడూ వంటింట్లోనే ఉంటుందంటే, ఆసంగతి వేరు! అవును మరి. ఆడవాళ్ళు వంటింట్లోకాక మరెక్కడుంటారు?

కొరకరానికొయ్య మిరాండా! ఎంత నవ్వుతూ మాట్లాడుతుందో, అంత గంభీరంగా అయిపోతుంది. ఎంత చనువిస్తుందో, అంత దూరంగా ఉంటుంది. ఆవిడ తనతో ఎంత చకచకా మాట్లాడుతుందో, తన కంత గుండె దడదడ లాడుతుంది. అయినా ఏం భయం? ఈ యూరోపియన్లకు నీతేమిటి? ఎలా మచ్చిక చేసుకోవాలో తెలియటం లేదంతే!

ఆ రోజు మాధవరావు బయటికి వెళ్ళటం స్వయంగా గమనించాడు శాస్త్రి. వెంటనే, మిరాండాను తమ ఇంటికి తీసుకురావలసిందిగా లక్ష్మిని పంపించాడు. ఇంట్లో పని పూర్తి కాలేదని గోల పెడుతున్నా, వినిపించుకోలేదు. తీరా లక్ష్మి వెళ్ళిన పది నిమిషాలకల్లా మాధవరావు తిరిగి రావటం కనిపించింది. శాస్త్రికి ఒంటిమీద తేళ్ళూ, జెర్రులూ పాకసాగాయి. లక్ష్మి వెంటనే వచ్చేస్తుందనుకున్నాడు. వెంటనే రాలేదు సరికదా, మరో అరగంట గడిచినా రాలేదు. శాస్త్రి నిగ్రహించుకోలేక పోయాడు. తనే స్వయంగా బయలు దేరాడు.

అక్కడి దృశ్యంచూసి స్తంభించిపోయాడు.

మాధవరావూ, మిరాండా, లక్ష్మి పేకాడుతున్నారు.

శాస్త్రి యుక్తాయుక్తజ్ఞానం మరిచాడు.

ప్రళయకాలరుద్రుడయ్యాడు!

వీరభైరవుడయ్యాడు! వీరభద్రుడయ్యాడు!

పిండిబొమ్మలా చూస్తున్న లక్ష్మిని కొప్పు పట్టుకుని బరబరా ఇంటికి ఈడ్చుకువచ్చాడు!

అతి స్పష్టంగా దెబ్బల చప్పుడు పక్కఇంటికి కూడా వినిపించింది. ఒక్కొక్క దెబ్బకు, మిరాండా ఎవరో తన గుండెలమీద సుత్తితో కొడుతున్నట్లు బాధ పడిపోయింది. రోదన ధ్వనిమాత్రం సన్నగా వినిపించింది. తరవాత శాస్త్రి లక్ష్మిని నడిరోడ్డుమీద ఈడ్చుకుంటూపోవటం కనిపించింది. ఏం చెయ్యటానికీ తోచక మిరాండా మాధవరావులు చేష్టలు దక్కి నిలుచుండి పోయారు.

ఆ రోజు సెలవురోజు కావటంవల్ల కొంచెం సేపు పేకాడుకుందామని మాధవ పేక తేవటానికి వెళ్ళాడు. సరిగ్గా అప్పుడే లక్ష్మి వచ్చింది. మాధవ పేకతో తిరిగిరాగానే, లక్ష్మి వెళ్ళిపోబోయింది. మిరాండా వెళ్ళనియ్యలేదు. లక్ష్మికూడా పేకాట ఆడితీరాలని పట్టుబట్టింది. లక్ష్మి, మాధవరావు, ఎన్నివిధాల నచ్చజెప్పాలని ప్రయత్నించినా, వినిపించుకోలేదు.

"నేను శాస్త్రిగారితో గంటల తరబడి మాట్లాడటం లేదా? లక్ష్మి మనతో కొంచెంసేపు పేకాడితే, వచ్చే నష్టమేముంది? శాస్త్రిగారేమీ అనరు. నేను చెప్తాను." మాధవ బ్రతిమాలాడు.

"మీరా! నీకు తెలియదు. నా మాట విను. నీ సంగతివేరు. లక్ష్మిసంగతి వేరు. మన దాంపత్యం లాంటిదికాదు వాళ్ళ దాంపత్యం. ఆ అమ్మాయిని పంపించెయ్యి. ఆవిడికి నువ్వు మేలుకంటే, కీడే చేస్తున్నావు."

లక్ష్మికూడా ప్రాధేయపడింది. కానీ మిరాండా మరింత పట్టుపట్టింది.

"శాస్త్రిగారిని నేను సంస్కరించగలను. ఆయనకు నేను నచ్చచెప్పగలను. నువ్వొక్క ఆట ఆడిపో!"

మిరాండా బలవంతాన లక్ష్మిని కూర్చోబెట్టింది. ఆటలో పడ్డాక లక్ష్మి తనను తను మరిచిపోయింది.

## శుచీంద్రంలోని త్రిమూర్తి దేవాలయం 'తనుమలయన్ ఆలయం'

'తనుమలయన్ దేవాలయం' అనబడే త్రిమూర్తి దేవాలయం కల శుచీంద్రక్షేత్రం, తిరువనంతపురం కన్యాకుమారి రహదారిలో నాగర్ కోయిల్‌కు మూడుమైళ్ళదూరంలో ఉన్నది ఈ దేవాలయం శిఖరం 134 అడుగల ఎత్తు ఉండి చాల దూరానికి కూడా కనబడుతూ ఉంటుంది.

ఆలయం ముందు మంటపం 132 అడుగుల పొడవు 32 అడుగుల వెడల్పు 24 అడుగుల ఎత్తు ఉండి, అతి ప్రశస్తమైన శిల్ప విశేషాలతో అలరారుతుంటుంది. మంటపంలో పడమటిదిశను తపోనిష్ఠలో ఉన్న పార్వతి, లక్ష్మి, సరస్వతుల విగ్రహాలున్నవి.

ఇచటి స్థల పురాణంలో అత్రిమహాముని ఆశ్రమం ఇక్కడే ఉండేదని, అనసూయాదేవి త్రిమూర్తులను పసిపాపలనుచేసి, తిరిగి "ముగురమ్మలు' వేడుకోగా వారికి స్వస్వరూపాలు ఇచ్చిన దిచటనేనని చెప్తారు. నారదుని కోర్కెపై సతీ అనసూయ తన సతీత్వ మహాత్యంవల్ల పార్వతి, లక్ష్మి, సరస్వతులకు అలవిగానివని, ఇనుప గుగ్గిళ్లను వేయించి ఇచ్చి ఆ అమ్మల



శ్రీమతి కె. రాజ్యలక్ష్మి

ఈర్ష్యకు గురి అయింది. దాంతో వారికి కోపాలు వచ్చి ఆమె పాతివ్రత్యం పరీక్షింపవలసిందిగా భర్తలకు పనిపెట్టారు. త్రిమూర్తులు ఆమెకు అతిథులుగా వెళ్ళి, నగ్నంగ అన్నం వడ్డించమని కోర్తారు. ఆమె వారి ముగ్గురినీ పసిపాపలుగా చేసివేస్తుంది. అంతతో పార్వతి, లక్ష్మి, సరస్వతి ముగ్గురుకూడా ఆమె వద్దకు వచ్చి రక్షించమని వేడుకొంటారు. ఆమె వారిని దీవించి, యథా స్వరూపాలలో వారి భర్తలను వారికప్పచెప్తూ, ఒకే ఒక్కరూపంలో తనకు దర్శన మీయ వలసిందని త్రిమూర్తులను ప్రార్థిస్తుంది బ్రహ్మ విష్ణు మహేశ్వరు లామె కోర్కె ప్రకారం త్రిమూర్తి రూపంలో సాక్షాత్కరిస్తారు. పురాణగాథను ఈక్షేత్రానికి అంట కట్టి చెప్తారు. ఈదేవాలయంలో నీలకంఠ వినాయకుడు, సీతారాములు, హనుమంతుల విగ్రహాలుకూడా ఉన్నవి. సీతారాముల విగ్రహాలకు ఎట్టఎదుట ఉన్న హనుమంతుని విగ్రహం 18 అడుగుల ఎత్తు ఉంటుంది.

మహేంద్రుడు తపస్సుచేసి ముక్తి పొందినది కూడా ఇచటనే అని చెప్తారు. ★

ఆ మరునాడే, శాస్త్రి లక్ష్మిని వదిలేశాడని ఊరంతా గుప్పుమంది. మిరాండా మాధవల ఆశాంతికి అంతు లేదు. మిరాండామీద విరుచుకు పడ్డాడు మాధవ.

"నేను చెబితే వినిపించుకున్నావా? ఇప్పుడు చూడు! ఆ ఇల్లాలు, నీ ప్రాణానికి పడి అలోమని ఏడుస్తోంది. శాస్త్రిలాంటి మృగాలకు సంస్కారమేమిటి? నువ్వేం చెయ్యగలవ్వూ?"

ఎన్నడూ ఏడుపు ఎరగని మిరాండా వెక్కివెక్కి ఏడ్చింది. చాలాసేపటికి సర్దుకుని శాస్త్రి ఇంటికి బయలుదేరింది.

"ఎక్కడికి?" తీవ్రంగా అన్నాడు మాధవ.

"శాస్త్రి దగ్గరికి! ఆ ఫూల్‌కి ఎలాగైనా నచ్చ జెపుతాను."

"నీ మొహం! వాడి నెవరు మార్చగలరు? అసలు మనిషా?"

"ఇంతకంటె, నేను చెయ్యగలిగిందేముంది? శాస్త్రి లక్ష్మిని స్వీకరించకపోతే, మరీ మంచిది. ఆ మృగంతో ఏం సుఖపడుతుందని? ఏ ఆధారమూలేక చచ్చినట్లు పడి ఉన్నానని నాతో లక్షసార్లంది. నా దగ్గరే ఉంచుకుంటాను. చదివిస్తాను. హాయిగా ఉద్యోగం చేసుకుంటుంది. దాంపత్యసుఖ లేకపోయినా, సుఖంగా తిని సంతృప్తిగా నిద్రపోతుంది. ఇప్పుడనుభవిస్తున్న దాంపత్య సౌఖ్యంమాత్రం ఏముంది కనక? ప్రయత్నించి చూస్తాను."

మిరాండాను చూసి శాస్త్రి ముఖం ముటముట లాడించుకున్నాడు. కటువుగా "లక్ష్మి లేదు." అన్నాడు.

"నాకు తెలుసు. అందుకే వచ్చాను." శాంతంగా అంది మిరాండా.

శాస్త్రిముఖం వెంటనే వికసించింది. అతని చిరాకంతా ఎగిరిపోయింది. ఆకలిగా మిరాండావంక చూశాడు.

"తెలిసే వచ్చావా?"

మిరాండాను మన్నని పిలవగలిగే సాహసం వచ్చేసింది శాస్త్రికి.

ఇవన్నీ పట్టించుకునే స్థితిలో లేదు మిరాండా.

"లక్ష్మిని ఎందుకు పంపించేశారూ?" దీనంగా అడిగింది. శాస్త్రి పళ్ళు కొరికాడు.

"రంకుముండ! నీ మొగుడితో పేకాడుతూ కూర్చుంటుందా?"

ఇంత కటువుగా మనుష్యులు మాట్లాడగలరని పాపం, మిరాండాకు తెలియదు. కొన్నిక్షణాలు తెల్లబోయి ఉండిపోయింది.

"మీరు నాతో మాట్లాడటంలేదా?"

"నువ్వా అదీ ఒకటేనా? నీ మొగుడి కిష్టమయింది. నువ్వు మాట్లాడుతున్నావు. నా కిష్టంలేదు. అది మాట్లాడకూడదు."

"కానీ, ఇందులో లక్ష్మి తప్పులేదు. నేనే బలవంత పెట్టాను. నా మాట కాదనలేక ఆడింది. నా ముఖం చూసి క్షమించండి. లక్ష్మిని మళ్ళీ తీసుకురండి!"

"చస్తే తీసుకురాను. నువ్వు బలవంతపెడితే, దాని బుద్ధేమయింది? ఎవరెలా ఆడిస్తే అలా ఆడుతుందా?"

"అయ్యో! పాపం లక్ష్మిగతి ఏం కావాలి మరి?"

"దాని కర్మ!"

"ఇక్కడ అందరూ కర్మ అంటుంటారు. కర్మ అంటే ఏమిటి? 'ఏక్ట్' కదూ! అంటే, ఎవరు చేసిన పనుల ఫలితం వారు అనుభవించాలని కదూ!"

"ఆ! ఆ! సరిగ్గా అంతే!" వినమ్రంగా అన్నాడు శాస్త్రి.

"అయితే, ఇదంతా నా కర్మ!" దిగాలుగా అంది మిరాండా.

"నీ కర్మకేం వచ్చింది? ఆ శనిగొట్టుది లేదు కనుకనే, నువ్వు హాయిగా మా ఇంటికి వచ్చావు. మనిద్దరం ఇంత కులాసాగా మాట్లాడుకుంటున్నాం కదూ!"

శాస్త్రి మిరాండా దగ్గరగా వచ్చేసి, ఆవిడ భుజాల మీద చేతులు వేశాడు. మిరాండా ఆశ్చర్యంతో ఆ చేతులనుతొలగిస్తూ "మాధవకు మీతో మాట్లాడటం మాత్రమే ఇష్టం! ఇలాంటివి ఇష్టంలేదు" అంది.

శాస్త్రి చిరాకు పడుతూ "పోదూ! వాడు చూడటం లేదుగా!" అన్నాడు.

మిరాండా కళ్ళు పెద్దవిచేసి అతనివంక చూస్తూ "అయితే, చూడకపోతే, తప్పులేదా? లక్ష్మికూడా నువ్వు చూడకుండా చెయ్యవలసిందన్న మాట ఏదైనా. . ." అంది.

శాస్త్రి దిమ్మెరపోయాడు.

"ఏడిశావు లెస్తూ, వెధవనాగుడు!" అని గారాబంచేస్తూ మిరాండాను దగ్గిరికి లాక్కోబోయాడు.

"ఛీ! ఇలాంటివి నాకు గిట్టవు. నన్ను వదులు!" అంది మిరాండా చీదరించుకుంటూ.

"బెట్టు చెయ్యకు! ఎవడికి తెలియని వేషాలివి?"

శాస్త్రి మిరాండాను మరింత బలంగా దగ్గిరికి లాక్కోబోయాడు. అతని చెంప చెళ్ళుమంది. కళ్ళు తిరుగుతుండగా ఆమెను వదిలేశాడు.

"సారీ, నిన్ను కొట్టాలని నాకు లేదు. కానీ, ఏం చెయ్యనూ? ఇది నీ కర్మ!" గంభీరంగా అని బయటకు నడిచింది మిరాండా. ★